VISALAANDHRA Phone 6374 ఓ పి య ం • Regd. No. H. 205

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 95 | విజయవాడ 15—7—1967 శనివారం | 6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు
దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

అజంతా
ఆభరణములు ధరించండి.
FREE CATALOGUE
అజంతా గోల్డు కవరింగ్ వర్క్సు చిలకలపూడి, (P.O) రిజిస్టర్డు. మచిలీపట్నం.2. A.P.

నక్సల్ బరీ ఉగ్రవాదుల స్థావరాలు పోలీసుల కైవశం

రామ్ మోతీ పోలీస్ క్యాంప్ పై దాడి: తిరుగుబాటుదార్లతో పోలీసుల పోరాటం

284 మంది అరెస్టు: ఒకని మరణం

తిరుగుబాటు నాయకుల పలాయనం

సిలిగురి, జూలై 14

నిన్న సాయంత్రం బెంగాల్ పోలీసులు జరిపిన ఆకస్మిక దాడి, అరెస్టులతో నక్సల్‌బరీ ఉగ్రవాదుల కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలుగా వుంటున్న స్థావరాలు పోలీసుల వశమయినాయి. బ్రాగగంజ్ ప్రాంతంలోని 14 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో, ఈ కేంద్రాలున్నాయని పోలీసు అధికారు చెప్పారు.

ఉగ్రవాద నాయకులు ఇప్పుడు పరారీలో వున్నారని పోలీస్ అధికార్లు చెప్పారు.

దాడి ఫలితంగా ఈ దాడి జరిపింది డార్జిలింగ్ పోలీసు సూపరింటెండెంటు ఈ రోజు పత్రికలవారికి చెప్పారు.

పోలీసులకు తిరుగుబాటుదార్లకు సుమారు గంటసేపు పోరాటం జరిగిందని సూపరింటెండెంట్ చెప్పారు.

ఈ దాడిలో ఒక వ్యక్తి మరణించాడు. 8 గురు పోలీసులతోసహా 54 గురు గాయపడారు.

మొత్తం 284 మందిని ఈ సందర్భంలో పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం 600 మంది పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు.

పోలీస్ దాడులకు ముందు ఆయుధాలతో రామ్ మోతీ పోలీస్ కేంద్రంపై తిరుగుబాటుదార్లు దాడి చేశారు. ఈ దాడిలో తిరుగుబాటుదార్ల నాయకులయిన కె. చటర్జీ, కె. మాలిక్, కె. మజుందార్‌లు కూడా వున్నారు.

[illegible]

1967-68లో క్రొత్త కాలేజీలకు స్వస్తి

రాష్ట్ర విద్యామంత్రిచే విద్యావిషయక సభకు సమర్పణ

హైదరాబాద్, జూలై 14

1967-68లో పరిమిత వ్యయం దృష్ట్యా క్రొత్త కళాశాలల నిర్మాణానికి నిధులను కేటాయించడం లేదని విద్యామంత్రి శ్రీ టి. వి. రాఘవులు చెప్పారు.

1966-67 సంవత్సరంలో గుంటూరు అనంతపురం, వరంగల్ లలో నూతన విశ్వవిద్యాలయ కేంద్రాలను స్థాపించేనిమిత్తం రూ. 1 లక్షను నామమాత్రంగా రాష్ట్రప్రభుత్వం కేటాయించింది.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ టి. వి. రాఘవులు నేడు శాసనసభలో విద్యా వ్యయ నివేదిక పెట్టారు. ఆ ఎదులో పై విషయం [illegible]

[illegible]

అ ద న పు మొ త్త ం

[illegible]

పాక్ పడవ ప్రమాదంలో 100 మంది మృతి

[illegible]

నారిబరీలో 290 మంది ఉగ్రవాదుల అరెస్టు

పోలీసు శిబిరంపై ముట్టడికి విఫల యత్నం.

కలకత్తా, జూలై 14

నక్సల్‌బరీలోని జరిబరీ పోలీసు స్టేషన్ ప్రాంతంలో రామ్ మోతీ పోలీసు శిబిరంపై మార్క్సిస్టు పార్టీ ఉగ్రవాదుల నాయకత్వాన 2 వేలమంది నిన్న సాయంత్రం ముట్టడించ ప్రయత్నించగా, పోలీసులు ఎదురుదెబ్బతీసి, 290 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు.

ఉగ్రవాద నాయకత్వంలో నాలుగు స్థావరం ఆక్రమించుకొనివున్న శ్రీ కిషన్‌ చార్యకూ అరెస్టు అయిన వారిలో వున్నట్లు తెలుస్తున్నది.

[illegible]

"పోలీసులకు యూనియన్ హక్కు ప్రశ్నే లేదు"

రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూలై 14

పోలీసులకు యూనియన్ ఏర్పాటు అనుమతించే ప్రశ్నే లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

పోలీసులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విషయాన్ని చెప్పారు. పోలీసుల వేతనాలు, డి. ఏ. పెంచే విషయం పేకమిషన్ దృష్టిలో వున్నాయి. ఈ లోపు మూడవవారం అలవెన్సు మొదలగు వివిధ అలవెన్సులు ఇవ్వబడుతున్నాయని చెప్పారు.

నిధుల కొరత ఫలితంగా కొత్త పోలీసు స్టేషన్‌లను అవుట్ పోస్టులను నెలకొల్పలేక పోతున్నామన్నారు. నేరస్థులను పట్టుకొనుటలో పోలీసులకు ప్రజలు పూర్తి సహకారం ఇవ్వాలన్నారు.

పోలీసు క్వార్టర్లను నిర్మించేందుకు ఇంతవరకు 3 కోట్లు వెచ్చించామని, ప్రస్తుత సంవత్సరంలో మరొక కోటి రూపాయల కొరకు కేంద్రంతో సంప్రదించనున్నారు.

గత సార్వత్రిక ఎన్నికలలో అక్కడక్కడ కొన్ని ఘటనలు జరిగాయని. వీటికి సంబంధించిన అన్ని కేసులను ఉపసంహరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని దీని ఫలితంగా [illegible]

అమ్మకం పన్నుల హెచ్చింపు యోచన

శాసన మండలిలో బడ్జెట్ పై చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జూలై 14

భారత రాజ్యాంగం రూపొందిన తరువాత దేశ పరిస్థితిలో అనేక మార్పులొచ్చాయి. విద్య, వైద్యం, ప్రజా సంక్షేమ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలు పెరిగాయి. ఇందుకు అనుగుణంగా కేంద్రానికి, రాష్ట్రాలకుమధ్య ఆర్థిక వనరుల పునర్విభజన జాతీయ దృష్టితో జరగాలి అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనమండలిలో బడ్జెట్ చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

కొన్ని వస్తువులపై అమ్మకం పన్ను పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం యీ సారి జరిగే శాసనసభ సమావేశం ముందు పెడుతుంది అని ముఖ్యమంత్రి చెప్పారు.

భూ సంస్కరణ పూర్తి చేశారట

ప్రభుత్వం తన అవగాహన మేరకు రాష్ట్రంలో భూ సంస్కరణలను పూర్తి చేసింది. ఇందుకు సంబంధించిన ఒక శాసన [illegible]

ఆర్. టి. సి. పనివారి సమస్య

[illegible]

వై. వి. కె. అధ్యక్షతరం

[illegible]

ప్రజలు పన్నులభారం మోయక తప్పదట!

హైదరాబాద్‌లో శ్రీ మురార్జీ ప్రసంగం

హైదరాబాద్, జూలై 14

వచ్చే రెండేండ్లదాకా దేశ ఆర్థిక పరిస్థితులు బాగుపడేవరకు పారిశ్రామికులు, వ్యాపారులు పన్నులభారం గురించి ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయకుండా వుండాలని మురార్జీ దేశాయి నేడిక్కడ అన్నారు.

కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి కె. యల్. రావు, గనులమంత్రి శ్రీ చెన్నారెడ్డితో కలిసి మురార్జీ దేశాయి ఈ రోజు హైదరాబాద్ వచ్చారు. విమానాశ్రయంలో కేంద్ర ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

దక్షిణాది వాణిజ్య పారిశ్రామిక ప్రాంతీయ మహాసభను మురార్జీ ప్రారంభిస్తూ ప్రస్తుత [illegible]

తాజా వార్తలు

కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పారిశ్రామిక విధానం, కార్మిక వ్యతిరేక విధానమని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పి. సుందరయ్య ఎర్నాకుళం పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

* * * *

సూయక్ ప్రాంతంలోని ఈజిప్టు విరంగి స్థావరాలపై ఇజ్రాయిల్ విమానాలు ఈరోజు సాయంత్రం దాడిచేశాయి.

లీ షావ్ చీ వ్యతిరేక ప్రదర్శన

టోక్యో, జూలై 14

లీషావ్‌చీకి వ్యతిరేకంగా పెకింగ్‌లో ఈరోజు వేలాది రెడ్‌గార్డులు తిరిగి ప్రదర్శనలు ప్రారంభించారని జపాన్ పత్రికలు ఈరోజు ప్రకటించాయి.

పంచదార ధర హెచ్చింపు

కిలో 15 25 పైసలు పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, జూలై 14

ఆంధ్ర, మైసూర్, మహారాష్ట్ర, కేరళ, గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాలలో ఫ్యాక్టరీ గేటువద్ద పంచదార ధరను హెచ్చిస్తూ కేంద్రప్రభుత్వం ఈరోజు ప్రకటన గావించింది.

హెచ్చించిన ఈ ధరలు వెంటనే అమలులోకి వస్తాయి. ఈ నిర్ణయప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో క్వింటాల్ బస్తా పంచదార ధర ఫ్యాక్టరీ గేటువద్ద రు 161.57 పైసలు వుంటుంది. ప్రస్తుతం ఆంధ్రలో క్వింటాల్ పంచదార చిల్లర రేటు (కంట్రోలు) సుమారు రు 140 వుంది. అంటే కిలో 1కి పంచదార సుమారు 0.25 పైసలు పెరుగుతుంది. క్వింటాల్ 1కి ఒరిస్సాలో 141, గుజరాత్‌లో 144 మహారాష్ట్రలో 132, మైసూరులో 142, కేరళలో 170 రూపాయలుగా పంచదారధరను కేంద్రం నిర్ణయించింది.

యు. పి. బీహార్, పంజాబ్, హర్యానా, బెంగాల్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్‌లలో పంచదార ధరను ఇదివరకే కేంద్ర ప్రభుత్వం చేసింది.

ఇజ్రాయిల్ దురాక్రమణ నిర్మూలనా మార్గాల గురించి అరబ్ రాజ్యాల చర్చలు

సోవియట్ సైనికనాయకులతో ఈజిప్టు ప్రతినిధివర్గం భేటీ

కైరో, జూలై 14

[illegible]

చైనా ధోరణిపై మార్క్సిస్టుపార్టీ ముఖ్య నాయకులలో కలవరం

నక్సల్‌బరీపై పెకింగ్ ప్రచారం విరమించుకోపోతే, చైనాపై తమకు గౌరవం పూర్తిగా పోతుందని ముజఫర్ అహ్మద్ ప్రకటన

[illegible]

ట్రామ్ సర్వీస్ స్వాధీనం బిల్లుకు బెంగాల్ శాసనసభ ఆమోదం

బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ లేఖపట్ల అన్ని పక్షాలకు చెందిన సభ్యుల ఆగ్రహం

కలకత్తా, జూలై 14

కలకత్తాలోని బ్రిటిష్ ట్రామ్‌వే కంపెనీ నిర్వహణను స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇచ్చే బిల్లును రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

[illegible]

పశ్చిమ జర్మనీచే చైనాలో పెద్ద ఉక్కు మిల్లు నిర్మాణం

వాని కోసం చర్చలు జరుగుతున్నట్లు వార్త

[illegible]

బస్సు నెయిపైటగుచాసి నారులవా

11 మంది ప్రయాణీకుల మృతి

[illegible]

ఏజెంట్లు కావలెను

[illegible]

విశాలాంధ్ర

మరో 120 మెగావాట్లనుత్పత్తి చేయుగల కొత్తగూడెం థర్మల్ విద్యుత్ యూనిట్లు

నేడే కేంద్ర ఆర్థికమంత్రిచే ప్రారంభోత్సవం



కేంద్ర ఆర్థికమంత్రి, ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయి ఈనెల 15 వ తేదీన కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఒక్కొక్కటి 60 మెగావాట్ల శక్తిని ఉత్పత్తి చేయగల రెండు యూనిట్లకు ప్రారంభోత్సవం చేస్తున్నారు. ఈ కేంద్రంలో 1966 సంవత్సరంలో ఇదే ప్రమాణంకలిగిన రెండు యూనిట్లు ప్రారంభించబడినాయి. ఈ సందర్భంలో మన రాష్ట్రంలో విద్యుదుత్పత్తికై లోగడ జరిగిన కృషిని, ప్రస్తుత స్థితిని సమీక్షించుతూ ప్రభుత్వ సమాచారశాఖ పంపిన సమాచారాన్ని దిగువ యిస్తున్నాం.

థ్రాంతదేశంలో లభ్యమయ్యే బొగ్గు, పెట్రోల్, ఖనిజ వాయువు, యురేనియమ్ వంటి ప్రాథమిక వనరుల ద్వారా [illegible] విద్యుచ్ఛక్తిని ఉత్పాదన చేయవచ్చును. ఆంధ్రప్రదేశ్, 4 వేల మిలియన్ టన్నుల బొగ్గు, 3 మిలియన్ కిలోవాట్ల జల విద్యుత్తుల నుత్పత్తిచేసే శక్తిని కలిగివుంది. మన రాష్ట్ర [illegible] వృద్ధికి ఈ శక్తులను త్వరితముగా వినియోగించు కోవలసిన అవసరం ఉంది.

మన రాష్ట్రంలో అతి ప్రాచీనమైన థెర్మల్ స్టేషను హైదరాబాదులో హుస్సేన్ సాగర్ సరస్సు ఒడ్డున ఉన్నది. ఇది 1920లో స్థాపించబడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడేవరకు తెలంగాణా ప్రాంతంలోని విద్యుచ్ఛక్తి అభివృద్ధి పట్టణాలకుమాత్రమే పరిమితం గావించబడింది.

ఆంధ్రా ప్రాంతాలలో విద్యుదుత్పాదన 1928-29 సంవత్సరాలలో ప్రైవేటు కంపెనీలద్వారా పరిమిత పరిధిలో జరిగింది.

రాష్ట్రప్రభుత్వం 1938లో ఈ పరిశ్రమలో ప్రవేశించి విశాఖపట్టణం, విజయవాడ థెర్మల్ స్టేషన్లను తన మేనేజిమెంటు క్రింద నిర్మించటంద్వారా విద్యుదుత్పాదనకు తొలి ప్రణాళికలను చేపట్టింది.

మొదటి యూనిట్

1953 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జననం విద్యుదుత్పాదన ప్రణాళికలో ఒక ముఖ్యమైన మలుపని చెప్పవచ్చు.

మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం మొదటియూనిట్ 1955 ఆగస్టులోనూ, తుంగభద్రా హైడ్రో విద్యుత్ కేంద్రం 1957 ప్రారంభంలోను నిర్మింపబడ్డాయి.

1956 తర్వాత తెలంగాణా ప్రాంతంలో నిజాంసాగర్ జల విద్యుత్ కేంద్రం, రామగుండం విద్యుత్ కేంద్రం తరువాత ఏడాదికి ప్రారంభమయ్యాయి.

ముందడుగుకు మూలం

రాష్ట్ర బహుముఖాభివృద్ధికి ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో త్వరితంగా ముందడుగు వెయ్యడానికి విద్యుచ్ఛక్తి అత్యవసరం. విద్యుదుత్పాదనను అధికం చెయ్యటానికి, రాష్ట్రంలో అవసరాలకు, లక్ష్యమునకు దారితీ సుధ్యమున్న అగద్త పూరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తూంది.

మూడవ పంచవర్ష ప్రణాళికలో అసలు ప్రణాళికలో కేటాయించబడ్డ 65కోట్ల రూపాయలను 90 కోట్ల రూపాయలకు పెంచి విద్యుచ్ఛక్తి అభివృద్ధికి అవకాశాన్ని కల్పించింది.

సూపర్ థర్మల్ కేంద్రం

ఖమ్మం జిల్లాలోని పాల్వంచ గ్రామ సమీపంలోని కొత్తగూడెంలో థర్మల్ కేంద్రాన్ని 1000 మెగా వాట్ల సూపర్‌థర్మల్ కేంద్రంగా చేయుటానికి ప్రణాళిక వెయ్యబడింది.

ఇక్కడి ఇల్లందు, కొత్తగూడెం బొగ్గు గనులలో తక్కువ తరగతికి చెందిన బొగ్గు చాలా హెచ్చు మొత్తాలలో లభ్యం అవుతుంది.

ఇక్కడ లభ్యమయ్యే బొగ్గు ఈ థర్మల్ కేంద్రం అవసరాలకు వందసంవత్సరాలకు పైగా సరిపోతుందనిఅంచనా.

విద్యుచ్ఛక్తి లోటు :

ఏప్రిల్ 1964లో ఆంధ్రప్రదేశ్ లో విద్యుచ్ఛక్తి లోటు సంభవించి నప్పుడు కొత్తగూడెం థర్మల్ కేంద్రంలో ఒక్కొక్కటి 60 మెగా వాట్ల శక్తి గల యూనిట్లనిర్మాణం ప్రారంభించటం జరిగింది. ఈ విధంగా కొత్తగూడెం కేంద్రం మొదటి రెండు దశల నిర్మాణం జరిగింది.

కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి ప్రపంచ బ్యాంకు ఋణం

ప్రపంచ బ్యాంకు ఋణ యివ్వడానికి నిర్ణయం జరిగాక ప్రపంచం అంతటినుండి టెండర్లు స్వీకరణ జరిగాక 1963 జూలై సెప్టెంబర్ల మధ్య బాయిలర్లకు, టర్బోజన రేటర్లకు ఇతర పరికరాలకుఆర్డర్లు ఇవ్వబడ్డాయి, ఏప్రిల్ 1964 సివిల్‌కన్‌స్ట్రక్షన్ కార్యక్రమం ప్రారంభించ బడింది. 1966 జూలైలో మొదటి యూనిట్ నిర్మింపబడింది.

మొదట ఒక్కొక్కటి 60 మెగావాట్లశక్తి గల రెండు యూనిట్ల ప్రథమదశకు అవ్వు 18 కోట్లు39లక్షల66 వేలరూపాయలఅంచనా వేయబడి 1961 లో మంజూరు చేయబడింది. తరువాత మరలా వేయబడ్డ అంచనా ప్రకారం 1965 లో 29 కోట్ల 96 లక్షల 1 వెయ్యి రూపాయలు మంజూరు చేయబడింది.

రెండవదశ నిర్మాణానికి 13 కోట్ల 33 లక్షల రూపాయలౌతుందని అంచనా.

బృహత్పథకం

ఈ పథకం మొదటిదశ ప్రపంచ బ్యాంక్ ఋణంకొరకు 1960 సెప్టెంబర్‌లో సంసిద్ధపరుపబడింది. ప్రాథమిక పరిశీలనలైన స్థల నిర్ణయం లాటివి పూర్తయ్యాక మే 1963 లో 9 కోట్ల రూపాయల ఋణాన్ని తరువాత 6 కోట్ల 30 లక్షల రూపాయల ఋణాన్నికూడా ఇవ్వటానికి ప్రపంచబాంకు అంగీకరించింది.

నీటి సమృద్ధి :

విద్యుత్ కేంద్రంలో యంత్రాలనుచల్లబరిచేందుకుఅవసరమైన నీటిని గోదావరి ఉపనదుల్లో ఒక టైనకిన్నెరసాని నదిపై నిర్మించబడ్డ రిజర్వాయర్ నుండి తీసుకోబడుతోంది.

లోగడ 1959 లో ఈ కిన్నెరసాని ఆనకట్ట ప్రణాళిక మంజూరు చేయబడింది. ఇప్పుడు ఈ రిజర్వాయర్ నుండి 6 మైళ్ళ పొడుగువున్న ఒక కాలువ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు.

ఈనాటి ప్రణాళిక ఒక్క థర్మల్ కేంద్రం గురించి మాత్రమేకాక ఇప్పుడు కొత్తగూడెంవద్ద పాల్వంచలో నిర్మించాలను కుంటున్న ఎరువుల పరిశ్రమ కొరకు గూడా నిర్దేశింపబడింది.

కొత్తగూడెం థర్మల్ కేంద్రం ముఖ్య వివరాలు :

(ఎ) డిజైన్ పీచర్లు

240 మెగావాట్ల విద్యుదుత్పత్తికి 10 లక్షల టన్నుల బొగ్గు సాలీనా ఉపయోగించబడుతుంది.

ఈ కేంద్రం శక్తి వెయ్యి మెగావాట్లకు హెచ్చినపుడు 40 లక్షల టన్నుల బొగ్గు ఉపయోగింపబడుతుంది.

టర్బైన్‌లు ట్విన్ సిలిండర్ మరియు డబుల్ పోస్టుపులు 60 మెగావాట్ల వోల్టేజి జెనరేషన్‌కు 13.8 కిలోవాట్ల అవసరం అవుతాయి.

ట్రాన్స్ ఫార్మర్‌లు :	మెయిన్ జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్‌లు
2 × 65 ఎమ్‌విఎ	13.8/132 కిలోవాట్లు
2 × 65 ఎమ్‌విఎ	13.8/220 కిలోవాట్లు

ఇంటర్ బస్ ట్రాన్స్‌ఫార్మర్‌లు

2×65 ఎమ్‌విఎ	132/20 కిలోవాట్లు
2× 5 ఎమ్‌విఎ	132/33 కిలోవాట్లు

ట్రాన్స్‌ఫార్మర్ వోల్టేజ్-132 కె. వి. మరియు 220 కె. వి.

(బి) బొగ్గు సరఫరా యంత్రాంగం

పిగన్ టిప్లర్ కెపాసిటీ ; గంటకు 325 టన్నుల కన్వేయర్.

స్టాక్ కెపాసిటీ : గంటకు 325 టన్నుల కోల్‌బంకర్.

స్టోరేజ్ కెపాసిటీ : 2100 టన్నులు.

(సి) భూమి స్వాధీనం

8 మైళ్ళ రైల్వే ప్రాంతంలో : 407.33 ఎకరాలు

విద్యుత్ కేంద్రం ఉద్యోగుల కాలనీ నిర్మాణానికి 1075.18 ఎకరాలు

రైల్వే ప్రాంతం స్వాధీనం 11 మాసాల గడువులో పూర్తయింది. మొత్తం నిర్మాణం మొదటి యూనిట్ 1964 ఏప్రిల్, 1966 జూన్ మధ్య పూర్తయింది.

(డి) కూలింగ్ టవర్స్ :

కూలింగ్‌టవర్లు — ప్రతి టర్బోజనరేటర్‌కు ఒక్కొక్కటి చొప్పున.

రకం - నేచురల్ డ్రాట్

టవర్ ఎత్తు - 335 అడుగులు

బాటమ్‌వద్ద డయామీటరు-248 అడుగులు

త్రోట్‌వద్ద " 1.0 అడుగులు

టాప్‌వద్ద " 131 అడుగులు

ఆర్.సి.సి. చిమ్నీలు. ప్రతిబాయిలర్‌కు ఒకటి చొప్పున ఎత్తు - 253 అడుగులు

బాటమ్‌వద్ద డయామీటరు - 14.62 అడుగులు

టాప్‌వద్ద డయామీటరు - 10.92 అడుగులు

(ఇ) నీటి పంపిణీ :

గోదావరి ఉపనదియైన కిన్నెరసాని నదిపై కట్టబడ్డ రిజర్వాయర్ నుండి నీటి పంపిణీ హామీ ఇవ్వబడింది. ఇది విద్యుత్ కేంద్రం ఉన్న ప్రదేశానికి 5 మైళ్ళ దూరంలో ఉంది. ఒక తిన్నని కాలువగుండా నీటి పంపిణీ జరుగుతున్నది.

నీటి అవసరాలు :

1. 120 మెగావాట్లకు రోజుకు కోటి గాలన్లు.

2. 240 మెగావాట్లకు రోజుకు 1 కోటి 60 లక్షల గాలన్లు.

3. 1000 మెగావాట్లకు రోజుకు 4 కోట్ల 6 లక్షల గాలన్లు.

కేచ్‌మెంట్ ఏరియా - 5140.80 చదరపు మైళ్ళు

డామ్ రకం — డిజైన్

కెపాసిటీ - 8400 ఎమ్. సి. ఎఫ్. టి.

కాలువ డెప్త్ - 3 అడుగులు

కాలువ పొడవు - 6.19 మైళ్ళు.

కాలువ ద్వారా డిశ్చార్జి: 110 క్యూసెక్‌లు

రిజర్వాయర్ ఖరీదు; 4 కోట్ల 40 లక్షల 47 వేల రూపాయలు.

కొత్తగూడెం విద్యుత్ కేంద్రం

కొత్తగూడెం థర్మల్‌విద్యుత్ కేంద్రంలో ఒక్కొక్కటి 60మెగావాట్ల శక్తిని ఉత్పత్తి చేయగల మరో రెండు యూనిట్లకు భారత ఉపప్రధాని, ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు ప్రారంభోత్సవం జరుపుతున్నారు

1966 లో ప్రారంభమైన రెండు యూనిట్ల ఉత్పత్తి శక్తితో కలిపి కొత్తగూడెం కేంద్రం యిప్పుడు మొత్తం 240 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయగల్గే ప్రమాణం అందుకుంది

ఇంతవరకుమనకు మాచ్‌ఖండ్, తుంగభద్ర, నిజాంసాగర్ జల విద్యుత్ కేంద్రాల నుండి, విజయవాడ, విశాఖపట్నం, ఇటీవలి రామగుండం, నెల్లూరు మున్నగు థర్మల్ విద్యుత్ కేంద్రాలు నుండి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నది

మూడవ ప్రణాళిక ప్రారంభానికి మన రాష్ట్రంలో 180 మెగావాట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే ఉత్పత్తి అవుతూంది. దీనిని మూడవ ప్రణాళిక ఆఖరుకు 432 మెగావాట్లకుపెంచాలని నిర్ణయించుకొన్నారు కాని ఈ లక్ష్యం నెరవేరలేదు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తితోను, అక్కడగల స్థాపిత శక్తితోను, తల ఒక్కంటికి సగటు విద్యుచ్ఛక్తి వాడకంతోను పోల్చి చూసుకుంటే ఆంధ్రప్రదేశ్ ఎంతో అట్టడుగున పడి ఉన్న విషయం వేరుగా చెప్పుకోనక్కరలేదు

ఆంధ్రప్రదేశ్‌లో అటు జల విద్యుదుత్పాదనకు నదీ జలాల సంపద, ఇటు థర్మల్ విద్యుదుత్పాదనకు బొగ్గు అపారంగా ఉన్నప్పటికీ విద్యుచ్ఛక్తి విషయంలో ఇంత వెనుకబడి ఉండిపోవడానికి కారణం ఏమిటి?

1953 వరకు మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతం పూర్తిగా అలక్ష్యం చేయబడిన మాట వాస్తవమే కాని 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడి దశాబ్దం గడిచిపోయింది, ఈ పది, పంకొండు సంవత్సరాలలోనైనా రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు తగు కృషి జరిగిందా? అంటే లేదని చెప్పక తప్పదు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడి ఉండటానికి ఒక ప్రధాన కారణం ఆంధ్రలో విద్యుచ్ఛక్తి కొరత అనడం నిస్సందేహం. ఇట్టి పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక వంతం చేయాలంటే ప్రణాళికలలో విద్యుదుత్పాదనకు హెచ్చు మొత్తాలు కేటాయించాలి కాని పంచవర్ష ప్రణాళికలలో ఇందుకై ఖర్చు చేసిన మొత్తాలుచాలా స్వల్పం.

ఇప్పుడు నాల్గవ ప్రణాళికలో విద్యుత్ సరఫరాను 944 మెగావాట్లకు హెచ్చించడానికి 1227 మెగావాట్ల స్థాపిత శక్తి కావలసి ఉన్నదని విద్యుచ్ఛక్తి మంత్రి ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి శాసనసభలో తెలియజేశారు నిజానికి ఇదికూడా మన అవసరాలకు ఏ మూలకూ సరిపోదు. ఇంకా 245 మెగావాట్ల స్థాపిత శక్తి తక్కువగానే ఉండగలదని ముఖ్యమంత్రే అంటున్నారు. ఇందుకై కేటాయించిన రు. 170 కాక మరో 70కోట్లు అవసరమౌతాయని కాని ఈ మొత్తం లభించే అవకాశాలులేవని అంటున్నారు

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రం పారిశ్రామికీకరణ విషయంలో ఎంత సవతి తల్లి ప్రేమతో వ్యవహరించుచున్నదో అడుగడుగునా ప్రత్యక్షమౌతోంది విద్యుదుత్పాదన పథకాలకు తగు నిధులు కేటాయించే విషయంలోకూడా ఆంధ్రను ఎంత అలక్ష్యం చేయడం జరుగుతున్నదో ప్రస్తుత కేటాయింపులను బట్టే స్పష్టమౌతూంది

అందుచేతనే ఎప్పుడో రెండవ ప్రణాళికలో ప్రారంభించిన ఎగువ సీలేరు, శ్రీశైలం, రామగుండం మొదలైన స్కీములు, మూడవ ప్రణాళికలో తలపెట్టిన దిగువ సీలేరు, బలిమెల, మున్నగు పథకాలు నత్తనడక నడుస్తున్నాయి

నాగార్జునసాగర్, కొత్తగూడెం మూడవదశ, రామగుండంవిస్తరణ, విజయవాడలో కొత్త విద్యుత్ యంత్రస్థాపన మున్నగు పథకాలు ఎప్పటికి కేంద్రం అనుమతి పొందుతాయో తెలియదు.

కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుగానే మద్రాసు రాష్ట్రంలో నైవేలీ విద్యుత్ కేంద్రం నిర్మించుకోవడం జరిగింది అణువిద్యుత్ కేంద్ర నిర్మాణావకాశాన్నికూడ పొందింది. కాగా ఆంధ్రప్రదేశ్‌కు న్యాయంగా రావలసిన కేంద్రప్రభుత్వ భారీపరిశ్రమలు ఏవీ రాకపోగా ఒక భారీ విద్యుత్ కేంద్రం కూడా రాలేదు

ఇదివరకే నిర్మించిన నైవేలీ విద్యుత్ కేంద్రంనుండి ఇకముందు నిర్మించబోయే అణు విద్యుత్ కేంద్రం నుండి మనకు వాటా రావాలని ఆంధ్ర ముఖ్యమంత్రి మాట వరుసకు అనవచ్చు కాని ఆంధ్ర ప్రభుత్వ ఆకాంక్షలకు, విజ్ఞప్తులకు కేంద్రం యిస్తున్న విలువ ఎంత? అన్నదే సమస్య

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఖజానా తాళం చెవి తమ చేతుల్లో పెట్టుకొన్న శ్రీ మురార్జీ ఆంధ్రప్రదేశ్‌కుస్వయంగావచ్చారు గనుక, వారికి రాష్ట్ర ప్రాజెక్టులను చూపి రాష్ట్ర అవసరాలను వారిచే గుర్తింపజేయగలమని ఆంధ్ర ముఖ్యమంత్రి ఆశాభావంతో ఉన్నట్లు వార్తలు.

స్వాగతోపన్యాసాలకు, పొగడ్తలకు మురిసిపోయి కేంద్ర ఆర్థికమంత్రి ఆంధ్రప్రభుత్వం అడిగిన వరాలు ఇచ్చేస్తారని భ్రమలు కల్గించడానికి యథాశక్తిని కాంగ్రెస్ పత్రికలు ప్రచారం చేస్తున్నాయి

ప్రాంతీయ అసమానత్వాన్ని కొనసాగించే విధానాన్ని, వివక్షతాపూర్వకమైన విధానాన్ని కేంద్రం అనుసరించుతున్నంత వరకు ఆంధ్రకుగాని, ఆంధ్రవలెనే ఆర్థిక పారిశ్రామిక రంగాలలో వెనుకబడి ఉన్న రాష్ట్రాలకు గాని న్యాయం జరుగుతుందనే హామీ లేదు

ఆంధ్ర జాతీయ ప్రయోజనాల రక్షణకు యావదాంధ్ర ప్రజలు, రాజకీయ విభేదాలు మాని ఐక్యాందోళన, ఐక్య ప్రజా ఉద్యమం నిర్మించిననాడే ఆంధ్ర ప్రభుత్వం ప్రదర్శించుతున్న సాచివేత విధానానికైనా, కేంద్ర ప్రభుత్వ వివక్షతా విధానానికైనా స్వస్తి చెప్పడం సాధ్యం

వెకోమ్‌లో విద్యార్థులచే ఘెరావో

[illegible], జూలై 13

[illegible] 4 [illegible] విద్యాసంస్థలను [illegible] ఘెరావో చేశారు.

[illegible]

సభలు-సమావేశాలు

నల్లగొండజిల్లాలో ఈ క్రింది ప్రదేశాల్లో తాలూకా కమ్యూనిస్టు కమిటీల జనరల్ బాడీ సమావేశాలు జరుగును. ఆ సమావేశాలకు శ్రీ బి. ధర్మభిక్షం జిల్లా సెక్రటేరియట్ సభ్యుల హాజరవుతారు.

20-7-67 నల్లగొండ తాలూకా కమిటీ.

22-7-67 సూర్యాపేట ,, ,,

23-7-67 సూర్యాపేట పట్టణకమ్యూనిస్టు జనరల్ బాడీ సమావేశం

ఈ సమావేశాల్లో (1) పార్టీ సభ్యత్వం చేర్పించుట (2) వ్యవసాయ కార్మిక సంఘాల సభ్యత్వం. (3) మున్సిపల్ ఎన్నికలు చర్చింపబడును.

స్పెయిన్ పాలకనీతికి వ్యతిరేకంగా ఆందోళన

మాడ్రిడ్, జూలై 13

నియంత ఫ్రాంకో పాలకనీతికి వ్యతిరేకంగా స్పెయిన్‌లో ప్రతిష్ఠగల గ్రూపులు, స్త్రీలు, కార్మికులు, మేధావులు ఆందోళన ప్రారంభించారు.

పౌరహక్కులు కోరుతూ 400 మంది స్త్రీ ప్రముఖులు సంతకంచేసిన బహిరంగ లేఖ ఒకటి నేడు ప్రకటితమైంది.

[illegible]

* * * *

[illegible]

సారా లైసెన్సులపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు

హైదరాబాద్, జూలై 12

నేడు శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో మద్యం ఎన్ని రకాలు, వాటికి లైసెన్సులు ఎలా ఇస్తున్నారు. మొదలైన అంశాలపై ప్రశ్నోత్తరాలు ఆసక్తి దాయకంగా కొనసాగాయి.

సభ్యులు, మంత్రులు మధ్య [illegible] ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని [illegible].

సారా లైసెన్సులు మంజూరుకు సంబంధించి శ్రీ ఎస్. [illegible] అడిగిన ప్రశ్నకు ఎక్సైజ్ మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి సమాధానమిస్తూ [illegible] [illegible] మద్యం తయారికి లైసెన్సులు జారీచేసినట్లు తెల్పారు. ఈ సందర్భంలో వివిధ రకాల మద్యం పేర్లను వివరించారు. [illegible] [illegible] ఉత్పత్తి ప్రారంభించారు [illegible].

ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ రెండు కంపెనీల ఉత్పత్తి వివరాలకు సంబంధించిన సమాచారం అవసరం లేదని, తర్వాత తెలుపుతానని అన్నారు.

[illegible] స్వంత మద్యం ఉత్పత్తి ప్రారంభించారా లేక [illegible] అని శ్రీ మూల కొండారెడ్డి ప్రశ్నించారు.

[illegible] మద్యం తయారీకి [illegible] ప్రభుత్వం లైసెన్సు జారీచేసిందని, అయితే దాని తయారు చేసే మద్యం మంచి రుచికరమైనది కలిగిన ఎగుమతికి కూడా అవకాశం కల్గివున్నదని ఆయన ప్రభుత్వానికి విన్నవించుకున్నందున ప్రభుత్వం ఆయనకు లైసెన్సు మంజూరు చేసిందని మంత్రిచెప్పారు. ఏది మైనప్పటికీ ఈ లైసెన్సుకు సంబంధించిన వివరాలను తెల్పేంది సభకు సమర్పించగలనని చెప్పారు.

శ్రీ ఎం. ఎ. రాఘవరెడ్డి: మునుపటి కోసని అమ్మకం దారులు సారాని పులియబెట్టతాన్న విషయం మంత్రి గారికి తెలుసునా?

మంత్రి: లేదండి నేనా వ్యాపారంలో లేను. అందువల్ల సారాఅమ్మకం దార్ల అలవాట్లు తెలియవు.

లైసెన్సు నిబంధనల ప్రకారం నిషేధింపబడిన [illegible] తయారుచేస్తున్న విషయం మంత్రిగారిదృష్టికి వచ్చిందా? వచ్చినట్లయితే ఏ చర్యను గైకొన్నారని శ్రీ టి. యస్. రామారావు ప్రశ్నించారు.

ఈ సందర్భంలో ఆయన [illegible] [illegible] [illegible] మంత్రిగారు ఆ సారాయంగా ఎప్పుడూ సేవించడం తప్పుకాదని అన్నారు.

మంత్రి: [illegible] కంపెనీ వారు ఏ రకం బ్రాంది తయారు చేస్తున్నారో వ్యవహరించుకోవాలి.

శ్రీ టి. ఎస్. రామారావు: బ్రాంది అనేది మద్యంలో ఒక రకం. దీనిలో [illegible] [illegible] లేదు

శ్రీ [illegible]: లైసెన్సుల ఇవ్వటం ద్వారా సారా ఎక్కువగా అమ్మకాగలదని, ఎక్కువమంది త్రాగుతూవుండాలనిప్రభుత్వం భావిస్తున్నదా?

మంత్రి: మద్యానికి గిరాకీ ఎక్కువయింది. ఆంధ్రలో మద్యపాన నిషేధం అమలులో వున్న ప్రాంతాలనుండి ప్రజలు వచ్చి ఇక్కడికి మద్యాన్ని సేవిస్తున్నారు.

'జాకబ్ డైమండ్' భద్రంగా వున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూలై 14

శాసనసభ సభ్యులు శ్రీ ఎ. రామారావు, వై. సి. రంగారెడ్డి ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న శాసన మండలిలో సమాధానమిస్తూ నిజాం నవాబుకు చెందిన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'జాకబ్ డైమండ్' ఇప్పుడు గోల్కొండ [illegible] బ్యాంకులో భద్రంగా వున్నదని చెప్పారు.

ప్రపంచ ప్రఖ్యాతి వహించిన కోహినూర్ వజ్రం తర్వాత అత్యంత విలువైన వజ్రంగా ఈ 'జాకబ్ డైమండ్' పరిగణించబడుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

కింగ్ కోఠీభవనం నుండి ఈ వజ్రాన్ని తొలగించి విదేశీయులకు అమ్మినట్లు తనకు సమాచారం అందిందని ఆయన చెప్పారు.

హైదరాబాద్‌లో జాగీర్‌కు చెందిన ఒక రాజ్యాంగం [illegible] [illegible] [illegible].

విదేశీ బ్యాంకులకు ఇస్తున్న ప్రత్యేక సౌకర్యాలపై విమర్శ

లోక్‌సభలో శ్రీ హిరేన్ ప్రశ్నలు

న్యూఢిల్లీ, జూలై 13

దేశంలో, విదేశీ బ్యాంకుల అస్తిత్వం పైన 'సామాజిక అదుపు' విధించే విషయం కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకులు శ్రీ హిరేన్ ముఖర్జీ, ప్రజాసోషలిస్టు సభ్యులు శ్రీ నాథ్‌పాయ్ తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ పేర్కొన్నారు.

విదేశీ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నదని శ్రీ హిరేన్ ముఖర్జీ విమర్శించారు.

'బ్యాంకు ఆఫ్ అమెరికా' శాఖలను భారత దేశంలో నెలకొల్పడానికి ఎందుకు అనుమతించారన్న ప్రశ్నకు శ్రీ మురార్జీ సమాధానమిస్తూ, అది మన ఆర్థిక వ్యవస్థకు లాభం అన్నారు.

13 విదేశీ బ్యాంకులు 214 శాఖలతో మన దేశంలో వ్యాపారం సాగిస్తున్నవని మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ కె. సి. పంత్ వివరించారు.

విదేశీ బ్యాంకుల లాభాలు

1961లో విదేశీ బ్యాంకులు కోటి 33 లక్షల లాభం ఆర్జించగా, 1964లో 2 కోట్ల 12 లక్షలు, 1965లో 2 కోట్ల 8 లక్షల లాభాలు ఆర్జించాయని ఆయన తెలిపారు.

లాతితిల్లా, దుముబారీలపై శ్రీ చాగ్లా ప్రకటన

లోక్‌సభలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, జూలై 13

తాష్కెంటు ప్రకటనానంతరం భారత, పాకిస్తాన్ ప్రాంతీయ సైనికాధికారుల మధ్య జరిగిన తాత్కాలిక సైనిక సరిహద్దు ఒప్పందం మేరకు లాతితిల్లా, దుముబారీ, అస్సాంలోని మరో రెండు గ్రామాలు పాకిస్తాన్ చేతికి వెళ్ళాయని నేడు లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ యం. సి. చాగ్లా చెప్పగానే సభలో గందరగోళం ఏర్పడింది.

ఆ ఒప్పందం కేవలం తాత్కాలికమైనది, దానివల్ల ఆ గ్రామాలపై వివాదాను భారతదేశ హక్కుకు భంగం కలగదని చాగ్లా చెప్పినప్పటికి పై ఒప్పందాన్నిగూర్చి సభకు తెలియపరచకుండా భారత భూభాగాన్ని పాకిస్తాన్‌కు స్వాధీనం చేశారని ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు.

గతంలో సభను తప్పుదారి పట్టించారని శ్రీ యస్. యం. ముఖర్జీ విమర్శించారు. పై గ్రామాల్లో కొన్నింటిని పాకిస్తాన్ ఆక్రమించిందా అని పదే పదే ప్రశ్నించినప్పటికీ, లోగడ ప్రధాన మంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ, మాజీ రక్షణ మంత్రి వై. బి. చవాన్ అసలు విషయం చెప్పలేదని విదేశాంగ మంత్రి నేడు చెప్పిన విషయం 1962 - 63 లలో సభలో తెలియ పరచిన విషయానికి విరుద్ధంగా వుందని అన్నారు.

అస్సాంలో రైలు రాకపోకలు పునరుద్ధరణ

గౌహతి, జూలై 13

అస్సాం పై భాగానికిచెందిన సిలిగురి - అలీపూర్‌ద్వార్ మధ్య రైలు ప్రయాణాలు నేటినుండి పునరుద్ధరింపబడ్డాయి

ఈ విషయాన్ని రైల్వే అధికారులు ఇక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

జూలై 8 నుండి హిమాలయ నదుల వరదలవల్ల ఉత్తర బెంగాల్ ప్రాంతంలో రైలు రాకపోకలు నిలుపు చేయబడ్డ విషయం విశాలాంధ్ర పాఠకులకు తెలిసినదే.

అస్సాం మెయిల్ జూలై 11న పట్టాలు తప్పటం మూలంగా 10 మంది గాయపడ్డారు అందులో ముగ్గురు ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నారు.

అస్సాంలో బ్రహ్మపుత్రానది వరదలు

షిల్లాంగ్, జూలై 13

అస్సాంలో మొత్తంమీద వరదపరిస్థితిలో ఆట్టే మార్పులేదు.

బ్రహ్మపుత్ర నది చాలా ప్రదేశాలలో ఇంకా ప్రమాదకరమైన స్థితిలోనే ఉన్నది.

కొన్ని ప్రదేశాలలో నీటిమట్టం నేటి ఉదయానికి కొంత తగ్గినా మరలా పెరగటం ప్రారంభించింది. రోడ్డు రవాణా సౌకర్యాలు ఇంకా పునరుద్ధరింపబడలేదు.

సాహిత్య గోష్ఠి

[illegible], జూలై 14

15-7-67 న [illegible] 6 గంటలకు విశాలాంధ్ర [illegible] [illegible] శ్రీ [illegible] [illegible] అనే విషయం మీద [illegible] ఉపన్యసిస్తారు.

పార్టీ సభ్యత్వ పునరుద్ధరణ గడువు పొడిగింపు

హైదరాబాద్, జూలై 14

ఈ నెల 8 వ తేదీనుండి ఢిల్లీలో సమావేశమౌతున్న భారత కమ్యూనిస్టు సమితి కార్యవర్గం పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరించే గడువును ఈ నెలాఖరువరకు పొడిగించేందుకు నిర్ణయించింది.

టీచర్స్‌యూనియన్ ఆఫీసు బేరర్ల బదిలీ సమస్య

హైదరాబాద్, జూలై 13

ప్రభుత్వ టీచర్ల యూనియన్ ఆఫీసు బేరర్లను జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు బదిలీ చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలసిందని శ్రీ జె. ముత్యాలరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి నేడు శాసనమండలిలో చెప్పారు.

ఇందుకు సంబంధించిన ప్రతి కేసును విడివిడిగా పరిశీలించి, అవసరమైన సందర్భాల్లో ఈ బదిలీ ఉత్తర్వులను ఉపసంహరించవలసిందిగా అధికారులకు ప్రభుత్వం సలహా ఇచ్చిందని ఆయన చెప్పారు.

శ్రీమతి వాణీ రామారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా షెడ్యూల్డు ప్రాంతాలలో సర్పంచ్, ఉపసర్పంచ్ స్థానాలను గిరిజనులకు రిజర్వు చేయాలని ప్రదేశ్ గిరిజన సలహా సంఘం సిఫార్సు చేసిందని, ఈ సిఫార్సులు ప్రభుత్వానికి గత సంవత్సరం మార్చి మాసంలో అందాయని చెప్పారు.

ఆ సిఫార్సులను ప్రభుత్వం కూలంకషంగా పరిశీలించి, అవసరమైతే గ్రామ పంచాయతీ చట్ట సవరణగా చర్యలు గైకొనగలదని అన్నారు.

శ్రీ రామచంద్రయ్య అడిగిన ఒక ప్రశ్నకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ టి.వి. రాఘవులు సమాధానం చెబుతూ 1966 లో కర్నూలు నుండి ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలకు హాజరైన 85 మంది విద్యార్థుల పరీక్షఫలితాలు,అవిద్యార్థుల హాజరు దినాలు తప్పుడైన కారణంగా నిలిపివేయ బడినాయని చెప్పారు.

1966 ఆగస్టు మాసం నాటివరకు దాదాపు పక్షం రోజులు గడిచేంత వరకు ఆ విద్యార్థుల పరీక్ష ఫలితాలు ప్రకటించటం గాని, వారి సర్టిఫికెట్లు పంపడం గానీ జరుగలేదని చెప్పారు. అలాంటి విద్యార్థులు 13 మంది వున్నారని ఆయన చెప్పారు.

జిల్లా విద్యాధికారుల హోదా పెంచాలని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

క్విలన్ జీడి పప్పు పరిశ్రమ కార్మికుల మూక ఉమ్మడి సత్యాగ్రహం

క్విలన్, జూలై 13

ఈనెల 18 లోగా తమ కోర్కెలు అమోదింపబడకపోతే ఆఫీసులముందు, ముఖ్య మేనేజిమెంట్ల నివాస గృహాలముందు ఆమరణ మూక ఉమ్మడి సత్యాగ్రహం జరుపబోతున్నామని జీడిపప్పు పరిశ్రమ కార్మికుల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ జె. చిత్తరంజన్ నేడిక్కడ ప్రకటించారు.

రోజంతా జరిగే ఈ సత్యాగ్రహంలో వందలాదికార్మికులుపాల్గొంటారనితెలుస్తోంది.

నిన్నటి నుండి దాదాపు లక్షమంది జీడిపప్పు పరిశ్రమ కార్మికులు తమ జీతాలు, కరువుభత్యాలు పెంచాలని తదితర ముఖ్యమైన కోర్కెలతో నిరవధిక సమ్మె జరుపుతున్న విషయం 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

తూత్తుకోరన్‌ను ఆల్ వెదర్ పోర్టుగా మార్చే ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 13

తూత్తుకోరన్‌ను ఆల్ వెదర్ పోర్టుగా మార్చే ప్రతిపాదనను ఆర్థిక కారణాలదృష్ట్యా నిలుపు చేయవలెనని రవాణామంత్రిత్వశాఖ కేంద్రమంత్రివర్గానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

దక్షిణాదికి దానివల్ల వచ్చే అధిక ఆర్థిక ప్రయోజనాలదృష్ట్యా దానిని వీలైనంత త్వరలో పూర్తిచేయ్యాల్సిందని మంత్రిత్వశాఖ కోరింది.

నేడు సమావేశమైన మంత్రివర్గంముందు ఈ ప్రతిపాదన పెట్టబడింది. ఈ విషయాన్ని మళ్ళీవారం చర్చిస్తారు.

రవాణా మంత్రి శ్రీ వి.కె.ఆర్.వి. రావు మంత్రివర్గంనుండి ఈ ప్రతిపాదనపై నిర్ణయం రాగానే లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తారు.

నైరిలో బస్సు ప్రమాదం 7 గురి మరణం

నైరి, జూలై 13

ఇక్కడికి 16 మైళ్ళ దూరంలో ఉన్న [illegible] హిమాచల్ ప్రభుత్వరవాణా బస్సు ఒకటి రోడ్డు ప్రక్కన పల్లంలోకి [illegible]. 7 గురు వ్యక్తులు మరణించారు. అందులో 5 గురు ప్రమాద జరిగిన చోటనే మరణించారు. 19 మంది గాయపడ్డారు.

ఈ విషయం ఇక్కడికొచ్చిన వార్త మూలంగా తెలుస్తోంది. గాయపడ్డవారంతా [illegible] [illegible] ఆస్పత్రిలో చేర్చారు.

ఈ బస్సు [illegible] [illegible] [illegible].

[illegible] 20 మంది [illegible] ఉన్నారు.

నల్లగొండజిల్లాలో వెర్రితలలు వేస్తున్న మార్క్సిస్టుల దౌర్జన్యకాండ

ప్రతిఘటించడానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు సన్నద్ధం కావాలని జిల్లా సమితి విజ్ఞప్తి

టి. టి. సి. పరీక్షలు

హైదరాబాద్, జూలై 14

ఎ. పి. టీచర్సు కౌన్సిల్‌ సభ్యులు శ్రీ ఆర్. యస్. సోమయాజులు ఇలా వ్రాస్తున్నారు:

బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారిచే సర్టిఫికెట్, డిప్లమో కోర్సులలో టి. టి. సి పరీక్షలు 5-10-1967న రాజమండ్రి, గుంటూరు, అనంతపురం సెంటరులలో నిర్వహించబడును. అభ్యర్థులు నిర్ణీత ఫారములో దరఖాస్తులు వ్రాసి గెజిటెడ్ ఆఫీసరుచే ధృవపరచిన జనరల్ టెక్నికల్ సర్టిఫికెట్ కాపీ జతపర్చి, తలాను జతపరచి ఆయా సెంటరుల జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా పంపవలెను. పరీక్ష ఫీజు రూ 8 లు 15-7-1967 లోగా చెల్లించవలయును. 1 రూపాయి పెనాల్టీతో 2-8-1967 వరకు కటవచ్చును. దరఖాస్తు ఫారములు కాకినాడ, గుంటూరు, అనంతపురం డి.యి.ఓ. ఆఫీసులనుండి పొందవచ్చును.

లైబ్రరీసిబ్బందికి ప్రభుత్వోద్యోగుల్తో సమాన సౌకర్యం

కల్పించాలని గుంటూరుజిల్లా ఎల్. ఎల్. ఎ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

గుంటూరు, జూలై 12

ఇతర ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందితో సమానంగా లోకల్ లైబ్రరీ అథారిటీ ఉద్యోగులకు ...

... వరిగణించాలని. ఈ విషయంలో తను కోర్టు ... లను ఆమోదిస్తూ లోకల్ లైబ్రరీ అథారిటీ అధికారిని ప్రభుత్వము తక్షణం ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

తమ రాజకీయాలతో ప్రజల నాకర్షించగలమనే విశ్వాసం సడలి హింసలకు దిగారని వివరణ

నల్లగొండ, జూలై 13

నల్లగొండ జిల్లాలో మార్క్సిస్టు పార్టీ వారు కొనసాగిస్తున్న గూండా చర్యలను, విధ్వంసక కార్యక్రమాలను ... అని, ఈ గూండా చర్యల ప్రతి ఘటనకు ప్రజాసందిగా విజ్ఞప్తిచేస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం క్రింది ప్రకటన చేస్తున్నాం:

హుజూరు నగరం తాలూకా పొనగోడు గ్రామంలో తాలూకా కమ్యూనిస్టు నాయకులైన శ్రీ అనుమూల లింగయ్యను హత్య చేయడానికి ఈ నెల 6వ తేదీన మార్క్సిస్టు పార్టీ గూండాలు దాడి జరిపి అత్యాచారం జరపడమే గాక ఆయన ఇంటిపై దాడి చేసి, ధాన్యం, వస్తువులు, ధనం కొల్లగొట్టిన విషయం పాఠకులకు విదితమే.

ఈ దాడివల్ల శ్రీ అనుమూల లింగయ్య చాలా ప్రమాదకర పరిస్థితిలో ఉన్నారని, శ్రీ సీతారామయ్యకు బలమైన దెబ్బలు తగిలినవని, శ్రీ దాకరి రాములు దెబ్బలతో రక్తసిక్తమై ఉన్నారని వీరిరువురినీ హుజూర్‌నగర్ ఆస్పత్రికి తరలించారన్న సమాచారం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఉప్పల రామచంద్రారెడ్డికి ఈ నెల 6వ తేదీ సాయంత్రం తెలియజేయబడింది.

ఈ సమాచారం అందిన వెంటనే డి. వై. ఎస్. పి కి తెల్పి, జిల్లా కమ్యూనిస్టు నాయ...

... టికి చేస తుండగానే కావలివారు అంతకు పూర్వం వారి ఇంటి ప్రక్కనే సర్వసన్నద్ధంగా ఉన్న మార్క్సిస్టుపార్టీ వారికి తెలిపారు. వెంటనే సుందరి ఉన్నయ్య, సూర్యం రాజు నాయకత్వాన సుమారు 50, 60 మంది ...

కేంద్ర ఉద్యోగులకు డి ఏ పెంచితే రాష్ట్రాలకూ తప్పదు

ముఖ్యమంత్రుల సమావేశంలో నంబూద్రిపాద్ వెల్లడి

తిరువనంతపురం, జూలై 13

రాష్ట్ర ముఖ్యమంత్రులు గజేంద్రగాడ్కర్ కమిషన్ రిపోర్టుపై ఉన్నవానితో చేసే జరిపిన్న నవ్వుకు తాను చెప్పిన విషయాలను కేరళ శాసనసభలో ... కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ తెలియజేశారు.

ఒకవేళ కేంద్రం ఉద్యోగులకు కరువు భత్యాన్ని పెంచడం తప్పనిసరైతే రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరువు భత్యాలను పెంచాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. అందుకని కేంద్రం రాష్ట్రాలకు ఆర్థిక సహాయం చేయాల్సి ఉంటుంది అని తాను చెప్పానన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రులంతా కేంద్రం కరువు భత్యాలను పెంచే పక్షంలో రాష్ట్రాలు కూడా తమ ఉద్యోగులకు కరువు భత్యాలు పెంచక తప్పదనే విషయంలో ఏకాభిప్రాయాన్ని ప్రకటించారన్నారు.

కేంద్రం తన ఉద్యోగులకు కరువుభత్యాలు పెంచరాదని కొందరు ముఖ్యమంత్రులు అన్నారు. అసలు దానిపై ఒక కమిషన్‌ను నియమించడమే పొరపాటని కొందరు అన్నారు.

ముందుగా తమ ప్రధాని మూర్ఖాయిసా కమిషన్ సూచనల ప్రకారం తాము కేంద్ర ఉద్యోగులకు కరువుభత్యం పెంచక తప్పదనీ లేకుంటే విపరీత పరిణామాలు ఏర్పడతాయనీ అన్నారు.

రాష్ట్రాలు తమ ఉద్యోగులకు కరువు భత్యం పెంచే విషయం ఎవరికి వారే వారికిగల ఆర్థిక స్తోమతను బట్టి నిర్ణయించుకోవాలి తప్ప ఇందులో కేంద్రం ఏమీ సహాయం చేయలేదని అన్నారు.

విజయవాడ డివిజన్ రైల్వే సిబ్బందిచే నిరసన వారం

గజేంద్రగాడ్కర్ సిఫారసులకు వ్యతిరేకంగా

విజయవాడ, జూలై 12

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యం విషయంలో గజేంద్రగాడ్కర్ కమిషన్ చేసిన సిఫారసులకు నిరసనగా అఖిల భారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ అయిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీ వరకు కరువుభత్య నిరసన వారం జరిపింది.

కరువు భత్యం సమస్యపై ఆందోళన సాగించవలసిందిగా రైల్వే ఉద్యోగులను కోరుతూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయవాడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు కె. ఎస్. యస్. మూర్తి, సి. హెచ్. శ్రీహరిరావు నేడొక ప్రకటన చేశారు.

దానిలో ఇలావుంది.

కేంద్ర ప్రభుత్వ కరువు భత్యము గురించి వేసిన శ్రీ గజేంద్ర గాడ్కర్ కమిషన్ తన రిపోర్టును ప్రభుత్వమునకు అందజేసినది. కాని దాని సిఫార్సులు కార్మికులకు ఏమాత్రము సంతృప్తిని కలిగించలేదు. ఈ క్రింద పొందుపరచిన పట్టిక ద్వారా క్రితములో ప్రభుత్వము అంగీకరించిన దాస్ కమిషన్ సిఫారసులకు యిప్పటి గజేంద్ర గాడ్కర్ కమిషన్ సిఫారసుల మధ్య తేడా వల్ల కార్మికులకు ఎంతనష్టము కలుగుచున్నదో తెలియగలదు.

6-7-67 నుండి 11-7-67 వరకు దేశవ్యాపిత కరువు భత్య నిరసన వారోత్సవము, ఊరేగింపులు, బహిరంగ సభలద్వారా జరుపవలెనని నిర్ణయించారు కాని దురదృష్టవశాత్తు యన్. యఫ్. ఐ. ఆర్ నాయకులు మరతో 11-5-67 న కరువుభత్య దినము జరుపుటకు కలిసివచ్చి ఇచ్చుకు వారి భత్యము ప్రకారము యీ కమిషన్ సిఫారసులు అంగీకరించాలం టూ ప్రకటనలు చేశారు. దీని మూలంగా ఆనాదినున్న వారి కార్మిక వ్యతిరేక విధానము వెల్లడి యగుచున్నది. కనుక కార్మికులెల్లరు ఐక్యంగా యీ కార్యక్రమములో పాల్గొని ఇకముందు ఫెడరేషను, కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలు ఇచ్చే పిలుపు నందుకొని మనము కనీస అవసరాలతో జీవితము గడుపుకొనుటకు జరిపే ఈ నాటి ఉద్యమంలో ఎట్టి గంభీరమైన కార్యక్రమములోనైనా పాల్గొనుటకు సిద్ధపడాలని కోరుచున్నాము."

యస్. కె దాసు సిఫారసు				గజేంద్ర గాడ్కర్ సిఫారసు			
జీతము	ఉద్యోగులు లక్షలలో	కరువు భత్యం శాతము	మొత్తం		కరువు భత్యం శాతము	మొత్తం	నెలకు నష్టము
రూ.			రూ.			రూ.	రూ.
70-109	13.20	90	6		90	6	-
110-149	4.40	85	9		60	7	2
150-209	2.42	80	12		55	8	4
210-399	1.51	70	15	రూ.	45	9	6
400-599	0.23	40	15	400-449	25	10	5
				450-499	24	11	4
				500-575	24	12	13
600-799	0.07	30	15				
800-999	0.05	24	20				
1000-2000	0.02	20	20				

అంతేకాకుండా అసలు జీతముపై కరువు భత్యము శాతము ప్రకారము ఇవ్వకుండా ఒక్కొక్క స్లాబ్‌లో కనీస జీతముపై శాతము ఇచ్చుటవలన, ఎక్కువ సర్వీసు ఉండి ఆస్లాబ్‌లో హెచ్చు జీతము తీయుచున్న కార్మికులకు మోర అన్యాయము జరుగుచున్నది. నాల్గవ తరగతి కార్మికులకు ఉదాహరణగా తీసుకుంటే యీ సిఫారసులను ...

చేనేత పారిశ్రామికుల దుర్భర పరిస్థితులు

తూర్పుగోదావరిజిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

పెద్దాపురం, జూలై 11

చేనేత పారిశ్రామికుల దుర్భర పరిస్థితిని వివరిస్తూ, దాని నివారణకు ప్రభుత్వం తీసుకొనదగు చర్యలను సూచిస్తూ తూర్పు గోదావరిజిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లకడన వీరభద్రం ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

చేనేతబట్టల విషయంలో గత 6 మాసములనుండి మాంద్యం ఏర్పడుటవలన, నూలు ధరలు విపరీతంగా పెరుగుటవలననిత్య జీవిత ఆహార పదార్థముల ధరలు విపరీతంగా పెరుగుటవలన, చేసం పనివారు పనిలేక వారములకు రెండుపూటలుకూడా తినలేక సుర్యం ... గురి అగుచున్నారు. రాష్ట్రంలో ప్రాథమిక సహకార సంఘాలకు బకాయి వున్న రిబేటు మొత్తం సుమారు 75 లక్షల రూపాయలు ప్రభుత్వంవారు ఇంతవరకు చెల్లించలేదు. ఈ విషమ పరిస్థితిని గూర్చి, కేంద్రరాష్ట్ర ప్రభుత్వములకు ఎన్ని విజ్ఞప్తులు చేసుకొన్నా ఫలితము శూన్యం.

విధిలేక గుంటూరుజిల్లా రేపల్లెతాలూకాలో చేనేత వారు ది 21-6-67 నుండి సత్యాగ్రహం జరుపుచున్నారు. శ్రీయుతులు వెంకటరత్నం గారు ప్రభుత్వంయొక్క సెక్రటేరియట్ వద్ద నిరసన వ్రతం సాగించిరి. కావున సమ్మెలు కొందరు గాననవలో చేనేతపరిశ్రమ యొగల ఆందోళనను వ్యక్తపరచిరి. అయినప్పటికి ప్రభుత్వం పెడచెవిని పెట్టుచున్నది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు ఒక ప్రకటనలో చేనేతవారికి బకాయి ఉన్న రు75 లక్షలకు, రు30 లక్షలు ప్రస్తుతం ఇవ్వగలమని ప్రకటించిరి. ఈ మొత్తం ప్రాథమికసంఘాలకు అందే సరికి ఎంతకాలంపడుతుందో చెప్పలేము. ఈ లోపున ఎన్ని చేనేత పనివారల కుటుంబాలు నాశనమవుతాయో!

కాబట్టి నేను వెంటనే క్రింది సూచనలను అమలు జరపవలసిందిగా కోరుచున్నాను.

1. ప్రాథమిక సహకార సంఘాలకు బకాయి ఉన్న రిబేటు మొత్తం వెంటనే క్షమ చేయవలెను.

2. సంఘాలలో నిల్వ ఉన్న బట్టలను గోలు చేయుటకు ఆంధ్ర చేనేత సహకార సంఘమునకు రు 50 లక్షల రూపాయలు అప్పు గాంటుగ చేయవలెను.

3. ప్రాథమిక సహకార సంఘాలకు కొనుగోలుచేయు నూలుపై రిబేటు ...

(మిగతా 6వ కాలం)

కొత్తగూడెంలో విషమిస్తున్న ఆహార పరిస్థితి

కొత్తగూడెం, జూలై 12

కొత్తగూడెం పట్టణంలో రోజు రోజుకూ ఆహారపరిస్థితి విషమిస్తున్నదని జీవితావసర వస్తువులను సక్రమ పంపిణీకోరుతూ ప్రజానీకం ఆందోళన చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం కొమరయ్య నేడొక పత్రికా ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఇలావుంది:

"కొత్తగూడెం పట్టణములో ఆహార సమస్యరోజురోజుకి తీవ్రమౌతోంది. రేషన్ దుకాణాలలో యిక్కడి ...

చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యాన రేపల్లెలో సత్యాగ్రహం ప్రారంభం

12వ తేదీన పదిమంది అరెస్టు; చేనేత కాంగ్రెస్ వారి సత్యాగ్రహం కొనసాగింపు

రేపల్లె, జూలై 13

రేపల్లెతాలూకా చేనేత కార్మిక సంఘం యీ నెల 7వ తేదీన సమావేశమై 12వ తేదీనుండి సత్యాగ్రహం ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం తరువాత చేనేత గ్రామాలలో సమావేశాలు జరిగినాయి. వందలకొద్దీ చేనేత ప్రజలు యీ సమావేశాలకు హాజరయ్యారు. సత్యాగ్రహంలో పాల్గొనాలని చేనేత కార్మికులు ఉత్సాహంతో ముందుకొస్తున్నారు. వివిధ గ్రామాలలో సత్యాగ్రహ నిధి వసూళ్ల కార్యక్రమం ప్రారంభమైంది. కార్యకర్తల అందరాలకు మించి నిధివసూళ్ళు జరుగుతున్నాయి చేనేత కాంగ్రెసుతోపాటు చేనేత కార్మిక సంఘం సత్యాగ్రహానికి పిలుపు యిచ్చిందని తెలిసి చేనేత ప్రజానీకం హర్షామోదాలు తెల్పుతున్నారు.

12వ తేదీన భట్టిప్రోలు చేనేత కార్మికులు సత్యాగ్రహం చేయాలని కార్యవర్గ కమిటీ నిర్ణయించింది. భట్టిప్రోలు హైస్కూలు బజారు నుండే యీ రోజు సత్యాగ్రహానికి 10 మంది వచ్చారు. వీరు గాక భట్టిప్రోలు నుంచి 5, 6 గ్రామాల సత్యాగ్రహానికి ...

రిబేటు పథకం కొనసాగించాలి" అంటూ ప్రదర్శకులు దిక్కులు పిక్కటిల్లే విధంగా నినదించారు. సత్యాగ్రహులు 10 మంది తాహసీల్దారు కార్యాలయంలో ప్రవేశించి పరిశ్రమను రక్షించాలని నినాదాలు యిస్తుండగా పోలీసులు వచ్చి అరెస్టు చేశారు.

ఈ రోజు అరెస్టయిన వారినందరినీ వారం రోజులు రిమాండు విధించి జైలుకు సబ్ జైలుకు పంపించారు. అరెస్టు అయినవారి పేర్లు యివి: శ్రీయుతులు వంగర నారాయణరావు (నాయకులు) ... కాగితపు శంకరరావు, బట్టు ఆదినారాయణ, ... కోటేశ్వరరావు, బట్టు సుబ్బారావు, ... వంగర వీరాంజనేయులు తదితరులున్నారు.

వీరుగాక చేనేత కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన సత్యాగ్రహ సందర్భంలో 20 మందిని అరెస్టు చేసి రేపల్లె సబ్‌జైలులో ఉంచారు.

(1వ కాలం తరువాయి)

రేడియో

ఆదివారం – జూలై 16

శక 1889 ★ ఆషాఢ 25

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం. భక్తి రంజని. ప్రసార విశేషాలు; 6.10 భక్తి రంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు ధరలు; 6.55 వినాయునంగీతం; 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ (సీని యర్లకు); 7.30 హై. రిలే: 7.45 హిందీ పాఠము: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 బొమ్మరిలు: 9.15 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 హై. రిలే 1.30 ఆం వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

3.00 హై. రిలే; 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 సేతుబంధం హరికథ. 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం; 6.25 ప్రకటింపబడును; 6.30 పంటసీమలు; 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 వరస వినోదిని – సమస్యాపూరణం: 7.45 మన సంస్కృతి ప్రవంతి-ప్రసంగం: 7.50 చిత్రతరంగిణి: 8.00 హై. రిలే: 8.15 హిందీలో కార్యక్రమము: 8.30 గాత్రం: 9.00 ఆం.వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 ఆంగ్లం: 9.45 హై.రిలే: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన – ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ – (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం.మంగళ ధ్వని – కార్యక్రమ వివరణ: 6.10 భక్తి రంజని: 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 వాద్యగోష్ఠి: 7.00 తె. వా: 7.15 వి. రిలే: 7.30 అమరవాణి సంస్కృత కార్యక్రమము: 7.45 సుగం సంగీత్: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 ఎస్.సి. సత్యనారాయణ: 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 పంగపల్లి శ్రీల కార్యక్రమం: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన – లలిత సంగీతం: 2.15 బాలవినోదం: 3.00 ఆత్మ వంచన నాటిక: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 వి. రిలే: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ప్రాం. వా – ఉర్దూ: (హైద్రాబాద్ – కడపలు మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యవసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 వి. రిలే: 7.45 కుటుంబ నియంత్రణ ప్రసంగం: 7.55 విరామ సంగీతం: 8.00 స్టేట్ డెవలప్మెంటు పారం: 8.15 ఈ మానవు పాట: 8.20 చిత్రసీమ: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 ఆంగ్లం: 9.45 క్లారినెట్: 11.00 ఆం. వా: 11.05 హిం. వా: 11.10 జన గణ మన – సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

హైద్రాబాద్ – (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 ... 2.30 ... 3.00 ప్రసార సమాప్తి.

మద్రాసు – (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

[illegible]

రాజమండ్రిలో సంఘ వ్యతిరేకశక్తుల స్వైరవిహారం

రాజమండ్రి ... ప్రజలు అనేక బాధలకి నిత్యమూ గురి అవుతూవుంటూ వుంటారు. స్పెషల్ గ్రేడు మునిసిపాలిటీగా మారిన "సిటీ" ... [illegible]

శ్రీ వరదా బ్రహ్మోత్సవం

[illegible]

రోడ్డు రోలర్ల సరఫరాపై లోక్‌సభలో ప్రశ్న

సిరపధికంగా స్వీకరించే నిలిపివేత

న్యూఢిల్లీ, జూలై 13

... [illegible]

లేఖలు

కొవిసేరపల్లి పంచాయతీ సమితి బి. డి. ఓ అనుచిత చర్యలు

అయ్యా,

గతంలో ... [illegible]

కాకినాడ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు అవసరం

[illegible]

ఆంధ్ర మోటారు కార్మికుల పట్ల ఆర్టీసీ అధికార్ల నిర్లక్ష్య వైఖరి

[illegible]



తైచుంగ్ నేటివ్ – 1 వరికి రసాయనిక ఎరువువేసే పద్ధతి

[illegible]

నీరుపెట్టే విధానం

నత్రజని వేసేందుకు తగిన సమయం

రసాయనిక ఎరువులు వేయవలసిన విధానం

అంతర పైరుగా సోయాబీన్సు వేయండి

సంకర జొన్న కార్ని పెరుగా పెంచితే లాభం వస్తుంది.

సంకర మొక్కజొన్నను అదనుచూసి నాటండి

సంకర సజ్జ సంపద సజ్జ

అంతర పైరుగా సంకర మొక్కజొన్న

సంకర మొక్కజొన్నకు రసాయనిక ఎరువులు ఎప్పుడు? ఎంత?

నెల్లూరు జిల్లా వి. ఇ. ఓ ఆఫీసర్లకు సూచనలు

పంటపొలాలపై దాడిచేసే పేలను చంపే మందులు

అధికారాన్ని విచ్చే రెండు క్రొత్త ఆముదపు రకాలు

అత్యధిక దిగుబడులు నిచ్చే ఎ. ఎ. 18 – క్రొత్త గోధుమరకం

ఆదివారం సెలవుగానే క్షౌరశాలలు మూసివేయాలి

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, జూలై 14

విజయవాడ రీజనల్ అసిస్టెంటు మార్కెటింగ్ ... 13-7-67 ... (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.)

		క్రొత్తవి	
	ధాన్యం	75 కి.	100 కి
సంబస్త	విజయవాడ మ.	37-13	49-50
..	కాకినాడ	37-13	49-00
..	చిత్తూరు	37-13	49-50
అక్కుల్లు:	విజయవాడ	31-13	41-50
..	తాడేపల్లిగూడెం	31-13	41-50
..	కాకినాడ	31-13	41-50
..	ఆముదాలవలస	31-13	41-50
సన్న కృష్ణకాటుకలు:			
	తాడేపల్లిగూడెం	34-13	45-50
..	కాకినాడ	31-13	45-55
సన్నాలు:	ఆముదాలవలస	31-13	45-50
మొలకొలుకులు:	నెల్లూరు	37-13	49-50
	మిలుబియ్యం		100 కి
సెంబస్త:	విజయవాడ	క్రొత్తవి	78-02
..	కాకినాడ	..	78-02
అక్కుల్లు:	విజయవాడ	క్రొత్తవి	68-50
..	తాడేపల్లిగూడెం	..	68-50
..	కాకినాడ	..	66-50
..	ఆముదాలవలస		66-50
సన్న కృష్ణకాటుకలు:			
.	తాడేపల్లిగూడెం		71-38
సంబస్త:	చిత్తూరు		78-03
సన్నాలు:	ఆముదాలవలస		78-02
మొలకొలుకులు	నెల్లూరు		78-02

వేరుశనగ

కాయలు	విజయవాడ	113-04
..	నంద్యాల	—
..	ఆదోని	140-00
..	విజయనగరం	180-88
పప్పు	విజయవాడ	193-75
..	నంద్యాల	—
..	ఆదోని	192-00
..	విజయనగరం	208-00
నూనె	విజయవాడ	395-80
..	నంద్యాల	400.00
..	ఆదోని	385-00
..	విజయనగరం	421.88

అపరాలు

కందులు:	విజయవాడ	125-00
..	గుంటూరు	150-00
..	ఆముదాలవలస	178-00
మినుములు:	విజయవాడ	177-00
..	గుంటూరు	195-00
..	ఆముదాలవలస	178-00
..	విశాఖపట్నం	145-00
పెసలు	విజయవాడ	135-00
..	గుంటూరు	160-00
..	ఆముదాలవలస	140-00
శనగలు:	విజయవాడ	165-00
..	గుంటూరు	170-00
..	ఆముదాలవలస	150-00

చింతపండు

చిత్తూరు	1 వ రకం	300-00
	2 వ రకం	

జొన్నలు

అనంతపురం	తెల్లవి	58-50
నంద్యాల	పచ్చవి	61-50

బెల్లం

హిందూపురంలో	1 వ రకం	180-00
..	2 వ రకం	170-00
..	3 వ రకం	150-00
చిత్తూరులో	1 వ రకం	175-00
..	2 వ రకం	169-40
..	3 వ రకం	152-50
అనకాపల్లిలో	1 వ రకం	195-00
..	2 వ రకం	185-00
..	3 వ రకం	175-00
తాడేపల్లిగూడెం	1 వ రకం	210-00
	2 వ రకం	190-00

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్ రకం	354-54
..	ఇండియన్	818-18
..	బద్దలు	800-00
..	ముక్కలు	627-27

మిర్చి

జి. 2. ఒకటవ రకం గుంటూరు	325-00
జి. రెండవరకం ..	310-00
జి. 2వ రకం 2. తర్గ	300-00
హిందుపురం 1 వ రకం	925-0
2 వ రకం	130-00

నెయ్యి

	వల్సాను	దేశవాళీ
గుంటూరు	370.00	350-00
ఒంగోలు		370-00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	క్రొత్తవి	పాతవి
విజయవాడ:	350-00	330-00
రాజమండ్రి:	357-00	375-00
పాలకొల్లు:	330-00	350-00

పసుపు

దుగ్గిరాలలో	కొమ్ములు	190-50
..	కాన్పూరు	228-00
..	దుంపలు	135-50
కడపలో	కొమ్ములు	185-00
..	దుంపలు	205-00

జనపనార

విజయనగరం	మొదటిరకం	111-19
	రెండవరకం	108-15
	మూడవరకం	93-77

కనబడుతుంది. గాన క్షౌరశాలలు ఆదివారము నకు బదులు సోమవారం మూయుటకు అవకాశము నిర్లా ప్రభుత్వమువారు ప్రకటించి ఈ వృత్తివార్ల అభివృద్ధికి ... [illegible]

అమెరికన్ ప్రాబల్యంపై డిగోల్ హెచ్చరిక

పారిస్, బాన్‌లు కలిసి, ఐరోపా విశిష్టత కాపాడాలని ఉద్బోధ

బాన్, జూలై 13

పశ్చిమ యూరపియన్ దేశాల జాతీయ లక్షణాలను సంరక్షించటంలోను, అమెరికన్ ప్రాబల్య ప్రభావాన్ని అరికట్టడంలోను పశ్చిమ జర్మనీ ఫ్రాన్స్‌తో సహకరించాలని ఫ్రెంచి అధ్యక్షులు డిగోల్ నేడు పశ్చిమజర్మన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వ నాయకులతో నేడు జరిపిన చర్చల సందర్భంగా డిగోల్ ఈ విజ్ఞప్తి చేశారు. ఈ చర్చల అనంతరం డిగోల్ పత్రికా ప్రకటన రూపంలో ప్రకటించారు.

ఫ్రాన్స్, పశ్చిమజర్మనీలు పేరు చేయబడితే, అమెరికా ఆధిక్యతను నివారించటం సాధ్యంకాదని డిగోల్ హెచ్చరించారు.

అమెరికా నేడు అపారమైన శక్తిని సంతరించుకున్నది. అది సమగ్రమైంది. అందువల్ల అమెరికన్లు ఎక్కడికక్కడ తమ అధికారాన్ని విస్తరింపచేస్తున్నారు. ఇతరులపైన అధికారం చలాయిస్తున్నారు.

దీనిని ప్రతిఘటించకపోతే, అమెరికా పెత్తనం క్రిందకు పోవటమే అవుతుంది. దీనికి మార్గాంతరం లేకపోలేదు. అమెరికావల్ల శత్రుత్వం వహించవలసిన అవసరం లేకుండానే మన జాతీయ విశిష్టతను కాపాడుకోవచ్చునని డిగోల్ పశ్చిమ జర్మనీకి సూచించారు.

బ్రిటన్‌పై వ్యాఖ్య

డిగోల్ పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ కీసింగర్‌తో జరిపిన చర్చలలో బ్రిటన్ యూరోపియన్ ఉమ్మడి మార్కెట్‌లో చేరటానికి ముందు యూరపియన్ లక్షణాలను పూర్తిగా అలవర్చుకోవలసి వుంటుందని స్పష్టం చేశారు.

ఈ అంశంపై ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీల మధ్య ఇప్పటికీ భిన్నాభిప్రాయము కలదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

112 మందివే 13 లక్షల ఆస్తి పన్ను బకాయి

హైదరాబాద్ కార్పొరేషన్‌కు

హైదరాబాద్, జూలై 13

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు కేవలం 112 మంది వ్యక్తులు చెల్లించవలసిన ఆస్తిపన్ను బకాయి రు 13 లక్షలు వుందని, ఈ విషయంలో కార్పొరేషన్ చేతులు ముడుచుకొని కూర్చున్నదని నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ జి. శివయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ అనేకమంది ప్రముఖ వ్యక్తులు, సంస్థలు ఆస్తిపన్ను చెల్లించని బాకీదారులలో వున్నారని, కొన్ని కేసులు 1950 నుండి అలాగే వున్నాయని చెప్పారు. ఈ బాకీదారులలో 5 వేలమందికి పైగా పన్ను బకాయిలవారు వున్నారని, అందులో నగరంలో ప్రముఖులైన నవాబ్ హిమాయత్ నవాబ్ జంగ్, నవాబ్ ..., ..., ..., మహమ్మద్ వర్గాలవారు వున్నారు.

బాకీదారులలోని సంస్థలలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాయల్ హోటల్, గాంధీ భవన్‌లు వున్నాయి. పారిశ్రామిక సంస్థలలో అస్బెస్టాస్ సిమెంట్ ఫ్యాక్టరీ హైదరాబాద్ ... ఫ్యాక్టరీ, హైదరాబాద్ ఫైన్ ... వగైరాలు ... ఆ బాకీదారులలో వున్నవి.

ఈ విషయంలో కార్పొరేషన్ చర్యలు తీసుకుంటున్నదని మునిసిపల్ మంత్రి ...

వై. వి. కె. విమర్శ

(12 వ పేజీ తరువాయి)

[illegible]

నూతన శకానికి నాంది పలుకుతున్న బ్రహ్మాండమైన మన థర్మల్ కేంద్రం



ఆంధ్రప్రదేశ్ సత్వర సర్వతోముఖాభివృద్ధికి అత్యవసరమైన విద్యుదుత్పత్తి విషయంలో స్వయంపోషకంగా ఉండటానికి మనం సాగిస్తున్నకృషిలో, కొత్తగూడెం థర్మల్ కేంద్రం రెండవ దశను నేడు భారత ఉప ప్రధాని ప్రారంభోత్సవం చేయడం ఒక మైలురాయి. ఈ రెండవ దశలో 60 మిలియన్‌వాట్ల శక్తి గల రెండు యూనిట్లు స్థాపించబడ్డాయి. దీనికి 13 కోట్ల 33 లక్షలు వ్యయమవుతుందని అంచనా.

మొదటి దశలో ఒక్కొక్కటి 60 మిలియన్‌వాట్లు శక్తి గల రెండు యూనిట్లు స్థాపించబడ్డాయి. ఇవి గత సంవత్సరం అక్టోబర్ ఉత్పత్తి ప్రారంభించింది. మొదటి రెండు యూనిట్లు పని ప్రారంభించడం వల్ల రాష్ట్రంలోని మెట్ట ప్రాంతాలలో అనేక బావులకు, గొట్టపు బావులకు, మామూలు బావులకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరిగింది. మొదటి దశకు 12 కోట్ల 33 లక్షలు ఖర్చయినదని అంచనా. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సహాయం చేస్తున్నది.

ఈ పథకం నేడు రెండవ దశకు ప్రారంభోత్సవం జరుగుచున్నది, ఈ దశలో ఒక్కొక్కటి 60 మిలియన్‌వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే రెండు యూనిట్లు నెలకొల్పబడ్డాయి.

ఈ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉత్పాదక శక్తి ఉత్తరోత్తర వేయి మిలియన్‌వాట్లకు పెరుగుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చడానికి ఎంతో తోడ్పడగలదు.

ఆంధ్రప్రదేశ్ సౌభాగ్యానికి కీలకం ఇతోధిక విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

ప్రజా సంబంధాల, సమాచారశాఖ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

ఉక్కు ఆందోళన నాటి అన్ని కేసుల ఎత్తివేతకు ప్రభుత్వ విముఖత

హైదరాబాద్, జూలై 12

[illegible]

స్వర్ణ ప్రాజెక్టు

[illegible]

బొబ్బిలి రక్షిత నీటి సరఫరా కేంద్రం

[illegible]

సబ్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

[illegible]

ఆంధ్రా యూనివర్శిటీ

వాల్తేరు, జూలై 13

ఈ దిగువ ఇవ్వబడ్డ రిజిష్టర్ నంబర్లుగల విద్యార్థులు 1967 జూన్‌లో జరిపిన మెడికల్ ఎగ్జామినేషన్‌లలో ఉత్తీర్ణులైనారు.

ఎమ్. బి. బి. ఎస్. మొదటి సంవత్సరం

[illegible]

40 41 42

523 532 నంబర్లుగల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

ఎమ్ ఎస్ సి (టెక్) మెటీయొరాలజీ ఓషనోగ్రఫీ

[illegible]

బి. ఫారమ్ డిగ్రీ ఎగ్జామినేషన్ పార్టు II ఫైనల్

[illegible]

ఎమ్. ఎ డిగ్రీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ III హిస్టరీ ప్రివియస్

[illegible]

బ్రాంచ్ IV ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ అండ్ ఆర్కియాలజీ ప్రివియస్

[illegible]

బ్రాంచ్ VII ఎకనామిక్స్ ప్రివియస్

[illegible]

బ్రాంచ్ VIII ఇంగ్లీషు లాంగ్వేజ్ అండ్ లిటరేచర్

[illegible]

ఎమ్. కామ్ డిగ్రీ ప్రిలిమినరీ

[illegible]

డిప్లొమా ఎగ్జామినేషన్ ఇన్ ప్రైమరీ ...

[illegible]

డిగ్రీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ IV జువాలజీ

[illegible]

ఎమ్. ఎస్‌సి. (టెక్) డిగ్రీ ఎగ్జామినేషన్

[illegible]

హెచ్. యం. టి. కార్మికుల సమ్మె నోటీసు

హైదరాబాద్, జూలై 13

[illegible]

ఆగస్టు 9 సెషన్‌లో హైదరాబాద్‌శాఖ మహాసభ

హైదరాబాద్, జూలై 13

[illegible]

కేంద్రం నుంచి హెచ్చు ఆర్థిక కేటాయింపులు అవసరం

బడ్జెట్‌పై శాసనమండలి చర్చలో శ్రీ వై. వి. కృష్ణారావు ఉద్ఘాటన

('విశాలాంధ్ర' విలేకరి)

హైదరాబాద్, జూలై 14

కేంద్రం, రాష్ట్రాలమధ్య ఆర్థిక పంపిణీ ప్రస్తుతం న్యాయంగా లేదని ఈ విషయాన్ని పునరాలోచించాలని పలు రాష్ట్రాలు కోరుతున్నాయని, ఈ కోర్కెను రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అంగీకరించి కేంద్రం నుండి మరింత ఎక్కువ ఆర్థిక కేటాయింపులు అడిగి తీసుకోవడం అవసరమని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు శాసన మండలిలో నాల్గవ రోజు జరిగిన బడ్జెట్ చర్చలో అన్నారు.

...

(మిగతా 5 వ పేజీలో)

రేపల్లె చేనేత సత్యాగ్రహుల రిమాండ్

రేపల్లె, జూలై 15

రేపల్లె తాలూకా ఆఫీసుముందు ఈ నెల 12 వ తేదీన పికెటింగ్ జరిపిన 20 మంది చేనేత సత్యాగ్రహులను పోలీసులు అరెస్టు చేసి 7 రోజుల పాటు రిమాండ్ చేశారు.

13 వ తేదీన అరెస్టు చేసిన 11 మంది సత్యాగ్రహులను 8 రోజులపాటు రిమాండ్ చేశారు. వీరితో ఇప్పటికి మొత్తం 245 మంది సత్యాగ్రహులు అరెస్టు అయ్యారు. ...

పారిశ్రామిక వేత్త సరాభాయ్ మృతి

అహ్మదాబాద్, జూలై 13

సుప్రసిద్ధ పారిశ్రామిక వేత్త శ్రీ అంబాలాల్ సరాభాయ్ నేడిక్కడ తన 78 వ ఏట మరణించారు. ...

నగరంలో నేటి సినిమాలు

శాసనసభ ప్రశ్నోత్తరాలు

ఉస్మానియా హాస్పిటల్ పైనే కోర్సు ప్రభుత్వ పరిశీలన

హైదరాబాద్, జూలై 14

వైద్యవిద్యార్థుల సమస్య

సహకార వ్యవసాయ క్షేత్రాలు

తిరుపతి దేవస్థానం సమస్యలు

నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూమిని కట్టిపెట్టిన ప్రభుత్వం

శాసనమండలిలో విమర్శ

హైదరాబాద్, జూలై 14

సోవియట్‌పై సామ్రాజ్యవాదుల సహాయానికి పెకింగ్ పంత

న్యూఢిల్లీ, జూలై 13

సామ్రాజ్యవాదుల దురాక్రమణ నిర్మూలనకు తీవ్రతర పోరాటం

జూలై 20 న ఆత్మహననం

శ్రీ అమృతరావు పునరుద్ఘాటన

హైదరాబాద్, జూలై 14

జూలై 21 వ తేదీన తాను ఆత్మహననం గావించుకుంటానని పునరుద్ఘాటిస్తూ శ్రీ అమృతరావు నేడొక ప్రకటన గావించారు.

అల్జీరియాలో భూకంపం

ఇరాక్, జూలై 13

కొఠారి నివేదిక అమలుపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. గోవిందరావు విమర్శ

హైదరాబాద్, జూలై 14

రుమేనియా వైఖరికి మాస్కోలో ఆశాభంగం

('విశాలాంధ్ర' విలేకరి)

మాస్కో, జూలై 13

సూయజ్ ప్రాంతంలో 3 చోట్ల ఇజ్రాయిల్ చే ఫిరంగి కాల్పులు

45 నిమిషాల సేపు కాల్పులు సాగినట్లు కైరో ప్రకటన

టెల్అవీవ్, జూలై 14

సూయజ్ కాలువ ప్రాంతంలో నేడు మూడుచోట్ల ఈజిప్టు, ఇజ్రాయిల్ సైనికదళాలమధ్య 45 నిమిషాలసేపు ఫిరంగి కాల్పులు కొనసాగాయని కైరో రేడియో ప్రకటించింది.

ఐ.రా.స. లో ప్రతిష్టంభన

అరబ్ రాజ్యాల చర్చలు

(1వ పేజీ తరువాయి)

ఇజ్రాయిల్ దురాక్రమణ నిర్మూలనకు రష్యా సాయం

అమెరికాపై ఇరాక్ అధ్యక్షుని విసుర్లు

కాంగ్రెస్ నాయకుల మహాసభ వైఫల్యం

షిల్లాంగ్, జూలై 14

వియత్నాం యుద్ధ విస్తరణకు కొత్త చర్య

అమెరికాచే అదనపు బలాల తరలింపు

వాషింగ్టన్ పత్రికాగోష్ఠిలో జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, జూలై 13

వియత్నాం యుద్ధ రంగానికి అమెరికన్ అదనపు బలాలను పంపాలని తాము నిర్ణయించినట్లు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

గురి తప్పిన అమెరికన్ బాంబింగ్

బీహార్ కరువు నివారణ పనులకు రు. 20 కోట్లు

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

పాట్నా, జూలై 14

రాష్ట్రంలో కరువు నివారణ పనులకోసం బీహార్ రాష్ట్ర మంత్రివర్గం నిన్న రు 20 కోట్లు కేటాయించినట్లు అధికారికంగా తెలియవచ్చింది.

సభలు-సమావేశాలు

జగ్గయ్యపేట నాగార్జున సాగర్ సర్కిల్ ఆఫీసు మేనేజరు ట్రాన్స్‌ఫర్ ఉపసంహరణ

భారత సోవియట్ సాంస్కృతిక సంఘం ఏలూరు శాఖ 16 న ప్రారంభోత్సవం

ఏలూరు, జూలై 13

సమకాల ప్రాధాన్యం గల

సరికొత్త

సోవియట్ గ్రంథాలు

★

		పేజీలు	రు.
ఆసియా జాగృతి	—వి. ఐ. లెనిన్	118	0-7
మార్క్సిస్టు - లెనినిస్టు మూల సూత్రాలు 2 వ భాగం (సోషలిజం - కమ్యూనిజం)		423	1-50
మధ్య ఆసియాలో సోషలిజం	—ఎ. కోస్ల్యకోవ్, యస్ తాష్కెసోవ్	124	1-00

పోస్టేజి అదనం — ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్

ADMARK

విశాలాంధ్ర ... విజయవాడ.